ప్రజాశక్తి

గురువారం 30 నవంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

మచిలీపట్నంలో జరిగిన బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన; హాజరైన జనం (కింద)

అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రి ధర్మాన

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : అభివద్ధింలో రాష్ట్రం దూసుకెళ్తోందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు పేర్కొన్నారు. గతంలో కంటే నేడు అనేక రంగాల్లో ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉందన్నారు. ఈ వివరాలను ఆర్‌బిఐ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలే నేరుగా ప్రకటించాయన్నారు. బుధవారం కష్ణాజిల్లా మచిలీపట్నంలో వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ జిఎస్‌డిపి వద్ధికి సంబంధించి 2019 మార్చిలో మన రాష్ట్రం 16వ స్థానంలో ఉందని, తాజాగా 2022-23 వివరాల ప్రకారం 4వ ర్యాంక్‌కు చేరుకుందని చెప్పారు. ప్రజల తలసరి ఆదాయం అప్పట్లో 17వ ర్యాంక్ సాధించగా, ఇప్పుడు 9వ ర్యాంక్‌కు చేరుకుందని వివరించారు. టిడిపి హయాంలో అప్పుల వృద్ధి రేటు 169 శాతంగా ఉంటే నేడు 58 శాతమే ఉందన్నారు. ఇంతకాలంగా దేనికీ నోచుకోని కుటుంబాలు ఇప్పుడు హాయిగా జీవించేలా భవిష్యత్‌పై సీఎం జగన్ ఆశలు కల్పించారన్నారు. అన్ని వర్గాలకూ అధికారం కట్టబెట్టడం మొదలు పెట్టిన సీఎం జగన్ అన్ని సంక్షేమ కార్యక్రమాలకూ ఇంటి ఇల్లాలినే యజమానిగా చేశారని అన్నారు. రూ.12,800 కోట్లతో భూములు కొని 32 లక్షల మందికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు సమకూర్చిందన్నారు. మాజీ మంత్రి, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం జగన్ బీసీలను గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. మంత్రి పదవులు, రాజ్యసభ సభ్యుల దగ్గర నుంచి ప్రతి పదవిలో 50 శాతానికిపైగా బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకే ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ కాలర్ ఎగరేసుకొని బతికేలా చేశారని అనిల్ తెలిపారు. వెయ్యి మందికో, 10 వేల మందికో ఇస్త్రీ పెట్టెలు, కత్తెర్లు ఇచ్చి టిడిపి (మిగతా 6లో)

పత్తి ధరలు పతనం

- సిసిఐ కొనుగోళ్లు నిల్
- మార్కెట్ యార్డులో కేంద్రాన్ని ప్రారంభించినా ప్రయోజనం శూన్యం
- ప్రైవేటు వ్యాపారుల దోపిడీ

ప్రజాశక్తి - కంచికచర్ల : నెల రోజుల క్రితం ప్రారంభమైన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు కిలో పత్తి కూడా కొనలేదు. పత్తి కొనుగోలుపై సిసిఐ వారు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేటు వ్యాపారులకు అయినకాడికి అమ్ముకోవాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా రాకపోవడంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితిలేదని రైతులు వాపోతున్నారు.

కంచికచర్ల మార్కెట్ యార్డులో నెల రోజుల క్రితం నందిగామ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు సిసిఐ వారు కిలో పత్తి కూడా కొనుగోలు చేయలేదు. దీంతో పత్తి ధరలు రోజురోజుకూ పతనమవుతున్నాయి. కేంద్రం క్వింటా పత్తి ధరను రూ.7,020గా ప్రకటించింది. కానీ మద్దతు ధర లభించక రైతులు నష్టపోతున్నారు.

ప్రైవేటు వ్యాపారుల దోపిడీ

సిసిఐ వారు కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు పత్తి రైతులను దోపిడీ చేస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో రెండో విడత, మూడో విడత పత్తి పంట చేతికి వచ్చింది. ప్రస్తుతం తెల్లటి నాణ్యమైన పంట ఇళ్లకు చేరింది. అయితే ఈ పత్తి క్వింటా రూ.7 వేల ధర తగ్గకుండా రైతుకు వస్తేనే లాభసాటిగా ఉంటుంది. సిసిఐ కొనుగోళ్లు చేయకపోవడంతో గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారుల క్వింటా పత్తి రూ.6 వేల నుండి రూ.6,300 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. పత్తితీసిన కూలీలు, ఎరువులు, పురుగుల మందులకు రైతులు డబ్బులు చెల్లించాల్సి ఉండటంతో రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకుని వ్యాపారులు పత్తి ధరలను రోజురోజుకూ తగ్గిస్తున్నారు. డబ్బులు తక్షణం అవసరమున్న సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతులు పత్తిని నిల్వ చేయలేక ప్రైవేటు వ్యాపారులకు తెగనమ్ముకుంటున్నారు. దీంతో క్వింటాకు రైతులు సుమారు రూ.700 నుండి రూ.800 వరకు నష్టపోతున్నారు. వ్యాపారులు మాత్రం రైతుల వద్ద క్వింటా (మిగతా 6లో)

రవాణా ఛార్జీలు ఖరారు కానందున కొనుగోళ్లు జరపలేదు : సిసిఐ

ఇక్కడ పాసింగ్ జరిపి కొనుగోలు చేసిన పత్తిని గుంటూరు తరలించడానికి లారీ ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు ఖరారు కానందున సిసిఐ ద్వారా కొనుగోలు జరగలేదని మార్కెట్ యార్డు అధికారులు తెలిపారు. బుధవారం రవాణా ఛార్జీలు ఖరారయ్యాయని, గురువారం నుండి కొనుగోళ్లు ప్రారంభిస్తామని మార్కెట్ యార్డు, సిసిఐ సిబ్బంది చెబుతున్నారు.

ఆన్‌లైన్ వినియోగదారులకూ చట్టం వర్తింపు

భూ పరిపాలన శాఖ అడిషనల్ కమిషనర్ ఇంతియాజ్

ప్రజాశక్తి - విజయవాడ : వినియోగదారుల చట్టం-2019 పరిధిలోకి ఆన్‌లైన్ వినియోగదారులు కూడా వస్తారని రాష్ట్ర భూపరిపాలన శాఖ అడిషనల్ కమిషనర్, రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ముఖ్యకార్యనిర్వహణాధికారి (సీఇవో) ఎ.ఎండీ. ఇంతియాజ్ పేర్కొన్నారు. కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ 'వినియోగదారుల రక్షణ చట్టం-2019-హక్కులు, ప్రయోజనాలు' పేరుతో ముద్రించిన బ్రోచర్‌ను ఆయన ఛాంబర్‌లో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ-కామర్స్, ఈ-చెల్లింపులపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం 'మధ్యవర్తిత్వం' ద్వారా వినియోగదారుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. అనైతిక వ్యాపార ధోరణులు, తప్పుదోవ పట్టించే ప్రకటనదారులు, వినియోగదారుల హక్కుల ఉల్లంఘనల నుంచి రక్షణ, వస్తు సేవల్లో మోసపోయిన వినియోగదారులు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915, ఏపీ ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ నంబర్ 1967లను సంప్రదించాలని ఆయన సూచించారు. వస్తు, సేవల్లో నష్టపోయిన బాధితులు వినియోగదారుల రక్షణ చట్టంతో న్యాయం, నష్టపరిహారం పొందవచ్చునన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం-2019, ఆన్‌లైన్ వినియోగదారుల సమస్యలు-పరిష్కార మార్గాలు, డిజిటల్ లావాదేవీల్లో కొత్త సాంకేతిక పద్ధతులపై అవగాహన పెరగాలన్నారు. ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని, కొనుగోలుకు ముందు గ్యారంటీ/వారంటీ పిరియడ్, ఎక్స్‌పైరీ తేదీ, లేబుళ్లు మొదలగునవి పరిశీలించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ, రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డైరక్టర్ గంటి శ్రీనివాసరావు, వినియోగదారుల చట్టం ఉద్యమకర్తలు షేక్ నజీర్, బి.జగన్ పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణలో ఇంతియాజ్ తదితరులు

1న గ్రూప్ 2 పరీక్షల మెటీరియల్ ఆవిష్కరణ

ఉచితంగా పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గ్రూప్ 2 పరీక్షలకు ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థపై పిడిఎఫ్ శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు రూపొందించిన 100 పేజీల పుస్తకం ఆవిష్కరణ, ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం డిసెంబరు 1వ తేదీ సాయంత్రం 5 గంటలకు నగరంలోని గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని బాలోత్సవ భవన్ మొదటి అంతస్తులో జరుగుతాయని పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్ట్ (పిఎవికెసిటి), కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి. గ్రూపు 2 పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని ఆయా సంఘాల నేతలు కోరారు.

ఇంటి వద్దే నిత్యావసర సరుకులు పంపిణీ చేయండి : జెసి ఆదేశం

వార్త 6లో

జనవరికి 19,489 గృహాలు పూర్తి చేయండి

కలెక్టర్ డిల్లీరావు ఆదేశం

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జెసి డాక్టర్ పి.సంపత్‌కుమార్, డిఆర్‌ఒ ఎస్‌వి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : జనవరి 30 నాటికి జిల్లాలో 19,489 గృహ నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలు, ఆడుదాం ఆంధ్రా, తుది ఓటర్ల జాబితా, ప్రాధాన్యత భవన నిర్మాణాలు తదితర అంశాలపై బుధవారం కలెక్టరేట్ నుండి డివిజనల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పంపిణీలో భాగంగా జగనన్న లేఅవుట్లలో నిర్మాణాలు జరుపుకుంటున్న గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. జనవరి 30 నాటికి జిల్లాలో 19,489 గృహ నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలనే లక్ష్యాలకు అనుగుణంగా ప్రతివారం నిర్మాణాలలో ప్రగతి చూపాలన్నారు. నిర్మాణాలను పరిశీలిస్తే మైలవరం నియోజకవర్గంలో 3,955, తిరువూరు నియోజకవర్గంలో 481, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 1,169, నందిగామ నియోజకవన్గంలో 1,756 నిర్మాణాలతో పాటు నగరపాలక సంస్థ పరిధిలోని విజయవాడ తూర్పు 2,663, విజయవాడ సెంట్రల్ 5,453, విజయవాడ పశ్చిమ 4,012 గృహాల నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా రూఫ్ లెవల్ స్థాయి నుండి రూఫ్ క్యాస్టింగ్ దశల్లో ఉన్న నిర్మాణాలు పూర్తి చేసేలా కార్యచరణ ప్రణాళిక (మిగతా 6లో)

పార్టీలకతీతంగా పథకాలు అమలు

గడపగడపకూ ప్రభుత్వంలో ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : ఇంటి ముందుకే ప్రభుత్వ పాలన తీసుకు వచ్చిన ఘనత ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని నంది గామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. పట్టణంలోని అనాసాగరం 20వ వార్డులో గ్రామంలో గడపగడపకు – మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తలే వైసిపి ప్రధాన బలమని, రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ సంక్షేమ రారాజుగా సీఎం జగనన్న ఖ్యాతి గడించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు బాబులురెడ్డి మృతి

ప్రజాశక్తి - మైలవరం : వైసిపి సీనియర్ నాయకులు, రెడ్డి సేవా సంఘం మైలవరం అధ్యక్షులు కర్రీ బాబులు రెడ్డి (62) బుధవారం మధ్యాహ్నం మైలవరంలోని వారి స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు. వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ అభివద్ధి కోసం కషి చేశారు. వెల్వడం అడ్డరోడ్డు వద్ద చైతన్య పైపులు కంపెనీ నిర్వహిస్తున్నారు. రాజమండ్రి సమీపంలోని కుతుకులూరు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

హెచ్‌ఆర్‌ఎ 12 శాతం వర్తింపజేయాలి

సామినేనికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: హెచ్‌ఆర్ఎ 12 శాతం వర్తింప జేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ సామినేని ఉదయ భానుకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ సంఘాల ప్రాతినిధ్యం మేరకు జూలై 7న జగ్గయ్యపేట పట్టణం నుండి ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో ఉన్న 13 గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు అప్పటి కలెక్టర్ హెచ్‌ఆర్‌ఎ 12 నుండి 14.5 శాతం మంజూరు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. 1.తొర్రగుంటపాలెం 2.చిల్లకల్లు 3.ధర్మవరప్పాడు 4.త్రిపురవరం 5.బలుసుపాడు 6.కె.అగ్రహారం 7.జయంతిపురం 8.షేర్ మహమ్మద్ పేట 9.అనుమంచిపల్లి 10.రామచంద్రుని పేట 11.సాయినగర్ 12.దేచుపాలెం 13.మంగొల్లుగా ఉన్నాయి. తిరుమలగిరి గ్రామం జగ్గయ్యపేట నుండి 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్నప్పటికినీ నమోదు కాలేదు. దీంతో గ్రామంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రస్తుత పిఆర్‌సి ప్రకారం పొందవలసిన 12 శాతం హెచ్‌ఆర్ఎ బదులుగా 10శాతం హెచ్‌ఆర్ఎ మాత్రమే పొందుతున్నారు. దీంతో కలెక్టర్‌తో మాట్లాడి తిరుమలగిరి గ్రామంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు హెచ్‌ఆర్ఎ 12శాతం మంజూరు చేయించేందుకు కృషి చేయాలని కోరారు.

ప్రమాణస్వీకారోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక ఆంజనేయ వాగుసెంటర్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్‌గా నందిపాటి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ అనురాధ, ఆలయ ఈవో రావూరి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో శ్రీనివాసరావుతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. తొలుత స్వామివారికి పూజల అనంతరం నియామాకపత్రంపై సంతకాన్ని చేశారు. ఈ సందర్భంగా నందిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రమాణ స్వీకారోత్సవంలో 48వ డివిజన్ వైసిపి ఇన్చార్జి అత్తులూరి పెద్దబాబు, 48వ డివిజన్ వైసీపీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, వైయస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా కో- కన్వీనర్ దుక్కా హరిభాస్కర్, నందిపాటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక రాజ్యం కోసం తుది వరకూ పోరాడిన నండూరి

వర్ధంతిలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్

ఎన్‌పిఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రామిక రాజ్యం కోసం నండూరి ప్రసాదరావు తుదిశ్వాస వరకూ పోరాడారని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వాతంత్ర్య పోరాట సమరయోధుడు నండూరి ప్రసాదరావు 23వ వర్ధంతి బుధవారం వన్‌టౌన్‌లో అల్యూమినియం రేకు మట్నా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులను, కార్మికులను సంఘటితం చేయడంలో ప్రసాదరావు ముఖ్యమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. సిఐటియు ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారని వివరించారు. సిపిఎం రాష్ట్ర నేతగా కష్టజీవుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. నేడు కార్మిక వర్గానికి హాని తలపెట్టిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై సంఘటిత పోరాటాలను ఉధృతం చేయడం ద్వారానే నండూరికి నిజమైన నివాళి అర్పించగలమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ సిటీ ప్రధాన కార్యదర్శి ఈవీ నారాయణ, యూనియన్ నాయకులు దుర్గారావు, నాగా తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ : కార్మికులు, కష్టజీవుల ఉద్యమంతో మమేకమైన మహానేత నండూరి ప్రసాద రావు అని ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు. కార్మిక రాజ్య స్థాపన కోసం కషి చేయటమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. స్థానిక గవర్నర్ పేట శ్రీ శ్రీ భవన్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్‌పిఆర్ 23వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ మాట్లాడుతూ నండూరి రైతాంగ పోరాటాలలో ప్రత్యక్షంగా భాగస్వామ్యమయ్యారని తెలిపారు. సిఐటియు వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్మికోద్యమం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించటానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు కె. శ్రీదేవి, బి.సత్తిబాబు, బి.రమణారావు, పి.కృష్ణ, ఎం.వి. సుధాకర్, ఎం.వి. ఆంజనేయులు, కె. సరోజ, జి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి వత్సవాయి : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన బాలికల జూనియర్ కళాశాలలో తరగతి గదులు, వసతి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులందరికీ జగనన్న అమ్మబడి విద్యా దీవెన, వసతి దీవెన, వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో పేద విద్యార్థులు ఎక్కువగా చదువుకోవాలంటే జగ్గయ్యపేట పట్టణమునకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల మాజీ కార్యదర్శి బి.రాము మాట్లాడారు.

ఇంగ్లీషుపై ప్రావీణ్యం సాధించాలి



ప్రసాద్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని బుధవారం మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇంగ్లీష్ భాషపై ప్రావీణ్యం సాధించి పాఠశాలలో విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టుసాధించి పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. ప్రసాద్‌బాబును మండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఛైర్మన్ వేముల వేంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ గంటా వేంకటేశ్వరరావు, రిసోర్స్ పర్సన్స్ సిహెచ్.ఎస్.ఎన్.మూర్తి, సిఆర్పీలు రమాదేవి, భావన, రాంప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమం

కలెక్టర్, డిఇఒలకు యుటిఎఫ్ నోటీసులు

ఉద్యమంపై నోటీసులు అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమ బాట పట్టనున్నట్లు యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిఆల్ల అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య తెలిపారు. ఉద్యమ బాటకు సంబంధించిన కార్యాచరణ గురించి జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా కలెక్టర్‌కు బుధవారం నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సర్వీసు రూల్స్, బదిలీలు, అప్‌గ్రేడేషన్, పిఎఫ్, అకౌంట్స్, ఎంఇఒ పోస్టులు మునిసిపల్ ఉపాధ్యాయులకు కేటాయించడం వంటి పలు సమస్యలను పరిష్కారం కోరుతూ ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. డిసెంబరు 5వ తేదీన మునిసిపల్ కేంద్రాల్లో ధర్నాలు, 15న అన్ని జిల్లా కేంద్రాలు ధర్నాలు, డిసెంబరు 20 నుండి 22వ తేదీ వరకు జిల్లా స్థాయి సదస్సులు, డిసెంబరు 30వ తేదీన రాష్ట్ర కేంద్రంలో ధర్నాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహార్ కుమార్ మాట్లాడుతూ మునిసిపల్ సర్వీసు రూల్స్ విషయంలో ప్రభుత్వం, మంత్రి చొరవ చూపాలన్నారు. 20 సంవత్సరాల నుండి బదిలీలు లేక ఒకే స్కూల్‌లో మున్సిపల్ ఉపాధ్యాయులు పనిచేయం చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. కాబట్టి వెంటనే బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఏ.అనంత్ కుమార్,యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్స్ ఎం.లింగారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.గోపాలకృష్ణ, జిల్లా ఆడిట్ సభ్యులు ఏ.రామకృష్ణ, విజయవాడ సెంట్రల్ అధ్యక్ష, ప్రదాన కార్య దర్శులు జె.కృష్ణ, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు 3 గ్రామాలకు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - గంపలగూడెం : గురువారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఎఇ కొమ్ము వాసు తెలిపారు. మండలంలోని తోటమూల, లింగాల, సొబ్బాల గ్రామాల్లో 33 కెవి నూతన విద్యుత్తు లైను నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. సదరు గ్రామాల వినియోగదారులు విషయాన్ని గమనించాలని తెలిపారు.

విద్యాశాఖలో నిబంధనలు నిల్

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక విద్యాశాఖ విధానంలో నిబంధనలు లేవని యుటిఎఫ్ మండల శాఖ ఆరోపించింది. ఈ మేరకు బుధవారం స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేసింది. గడిచిన బదిలీల్లో చింతలనర్వ తునికిపాడు గాదివారిగూడెం కొత్తపల్లి గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారని, పని సర్దుబాటు అంటూ అందులో ముగ్గురిని వెనక్కి తెచ్చి పూర్వ పాఠశాలల్లో పని చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్క కొత్తపల్లికి సంబంధించి ఆ విధి విధానాన్ని అమలు చేయకపోవడం యుటిఎఫ్ తప్పు పట్టింది. ఫిర్యాదులో తెలిపిన తప్పిదాలను సవరణ చేయాలని కోరింది. లేని పక్షంలో డిసెంబర్ 4న ధర్నా నిర్వహిస్తామని తెలిపింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గౌ్రాజు కోటేశ్వరరావు, పోతురాజు ఏడుకొండలు మరియు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

పరిశీలన ముసుగులో వివరాల సేకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఓటర్ల పరిశీలన ముసుగులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. జగ్గయ్యపేటలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించడంతో పాటు ఫోన్ నంబర్లు అడుగుతున్నారు. "మీ నంబరుకు ఓటీపీ వచ్చింది చెప్పండంటూ ప్రజలను బలవంతం చేస్తున్నారు. ఓటీపీ నెంబర్ చెబితే మా ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాల ద్వారా వచ్చే డబ్బులు మీ వ్యక్తిగత ఖాతాలలో జమ చేయబడతాయి అని మోసపూరిత మాటలు చెబుతున్నారు. ఈ దుశ్చర్యను ఖండిస్తూ జగ్గయ్యపేట వైసిపి నేతలు బుధవారం స్థానిక సిఐ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు.

ఏళ్ళ నాటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం కావటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 15 ఆర్థిక సంఘం నిధులు రూ.60 లక్షల అంచనా వ్యయంతో మేజర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు శ్రీకారం చుట్టారు. పట్టణంలోనే ఎక్కడా లేనివిధంగా స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్ నిర్మాణంతో దాదాపు 5 వార్డుల మురుగునీరు ఈ డ్రైనేజ్ గుండా వెళ్లేలా రూపకల్పన చేశారు. 2 ఏళ్ల కాలంలోనే అభివద్ధికి 6వ వార్డు చిరునామాగా నిలిచిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. 100 సంవత్సరాల చరిత్ర గల డ్రైనేజ్ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. చందమామ పేటలో శతాబ్ద కాలం నుంచి ఎదురుచూస్తున్న ప్రజల సమస్య పరిష్కారం అయ్యింది.

బస్సు యాత్ర చేసే అర్హత వైసిపికి లేదు : టిడిపి

నల్లబెలూన్లు ఎగురవేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

చేసిన పనులు చెప్పుకోకుండా జగన్ భజనే లక్ష్యంగా చేపడుతున్న వైసిపి సామాజిక బస్సు యాత్ర తుస్సు యాత్ర అయ్యిందని తెలుగుదేశం పార్టీ నాయకులు మచిలీపట్నంలో బుధవారం నల్ల బెలున్లు ఎగరవేసి నిరసన తెలిపారు.అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత జగన్‌కు లేదని స్పష్టం చేశారు. బందరులో ఒక దళిత ఆశా వర్కర్ పై పేర్ని నాని వేధింపుల్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడడం బందరు ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇది దళితులు, మైనార్టీ, బీసీలపై చేసే దండయాత్ర అని విమర్శించారు. దళితుడిని హత్య చేసిన ఎం ఎల్ సి అనంతబాబు జగన్‌కు ఆప్తుడన్నారు.బీసీ మైనార్టీల హంతకులు వైసీపీ నాయకులేనని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీల సబ్ ప్లాన్ నిధులను 1.14 లక్షల కోట్లను జగన్ దారి మళ్లించాడని,14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కాజేశారని,26 మంది బీసీలను హత్య చేశారని, 750 మందిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు.2500 మందిపై దాడులు చేసిన జగన్ ఏ మొహం పెట్టుకుని సామాజిక చైతన్య యాత్ర లు చేస్తారని మండి పడ్డారు. దళిత మైనార్టీ గిరిజన వెనుకబడిన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేసి జగన్ సామాజిక యాత్ర ఎందుకు చేస్తున్నాడో చెప్పాలన్నారు. దళిత ద్రోహి జగన్ అనే విషయం అందరికీ అర్థం అయింది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లంకె నారాయణ ప్రసాద్, ఇలియాస్ పాషా, పలపాటి సుబ్రహ్మణ్యం, పిప్పల కాంతారావు, గోకుల్ శివ, తలారి రాంబాబు, దేవరపల్లి అనిత, పాలపర్తి పద్మజ, లంకి శెట్టి నీరజ, తిరుమని నారాయణ, అంగర శీను, ఈడే భాస్కర్, వాటపల్లి రమేష్, కాలేశా, అమీర్, రమేష్, ముంతా సుమన్, లలిత రాజు, మద్దల లక్ష్మీనారాచారమ్మ, కట్ట దుర్గ, యూసుఫ్, వడ్లమూడి సుబ్బారావు, రసూల్.లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని శేరిదగ్గుమిల్లి గ్రామ సచివాలయంలో 'పల్లెకు పోదాం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వల్ల లబ్ధిపొందిన వారి వివరములు వాటి వల్ల గ్రామ ప్రజలకు ప్రయోజనము ఎలా కలిగిందో ఈ కార్యక్రమాల వల్ల గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతున్నవో ఒక డిస్ ప్లే బోర్డు ద్వారా సచివాలయంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎన్‌టిఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్ , వైస్ ఎంపీపీ రవి కుమార్, ఎంపీటీసీ ముక్కు సోమేశ్వరరావు సర్పంచ్ జన్ను లక్ష్మి రాణి, వి.దిలీప్ కుమార్, ఎంపీడీవో దారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బర్నబాస్‌కు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడరూరల్

ఎందరో అభాగ్యులకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న రెవరెండ్ సజ్జా బర్నబాస్ ఆదర్శప్రాయులని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మంగళవారం రాత్రి బర్నబాస్ నివాసంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి సమాజాభివృద్ధికి బాటలు వేసిన వ్యక్తిగా కొనియాడారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాల వలన ఎందరి జీవితాల్లో ప్రభావితమయ్యాయన్నారు. వెనిగండ్ల రాము చేతుల మీదుగా సజ్జా బర్నబాస్, జీవన్‌రాణి దంపతులను సన్మానించారు.

దొంగలకు జైలు

ప్రజాశక్తి-గన్నవరం: మూడేళ్ల క్రితం గన్నవరం మండలం కొత్తగూడెం వద్ద ఓ రైతును బెదిరించి సెల్‌ఫోను, డబ్బులు లాక్కుపోయిన కేసులో నేరం రుజువు కావడంతో ముగ్గురు దొంగలకు గన్నవరం కోర్టు జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పింది. కొత్తగూడెం గ్రామానికి చెందిన అర్జునరావు అనే వ్యక్తిని పాత నేరస్తులు కొక్కిలిగడ్డ సందీప్, ఎం కరుణ్ కుమార్, నరసింహా శెట్టి సాయికుమార్ లు బెదిరించి సెల్ఫోన్ తీసుకుని పారిపోయారు. దీంతో దాను గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. పైన ఇచ్చిన ఫిర్యాదుపై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేయగా, తదుపరి దర్యాప్తు పూర్తి చేసి, నిందితునిపై 12వ అదనపు మేజిస్ట్రేట్ కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ చేసిన న్యాయస్థానం నిందితులపై నేరం నిరూపణ కావడంతో ఆరు నెలల కఠిన కారాగార శిక్ష, రూ.2 వేలు జరిమానా విధించింది.

నేటి నుండి కెయులో కృష్ణా తరంగ్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా తరంగ్ 2023 కార్యక్రమం ఉదయం 10.45 గంటలకు కృష్ణా యూనివర్శిటీలో ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి, కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి,మచిలీపట్నం పోర్ట్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. గురువారం నుండి డిసెంబర్ 1, 2 తేదీల్లో మూడు రోజుల పాటు కృష్ణా తరంగ్ 2023 పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు ఐదు విభాగాలలో 27 అంశాలపై పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ అంశాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండల (సౌత్ జోన్)

పోటీలలో పాల్గొంటారు. మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో సుమారు రెండు వేల మంది పాల్గొననున్న ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోటీలలో పాల్గొనే వారి కోసం భోజన, వసతి ఏర్పాట్లు చేశారు.

విద్యార్థినికి సైకిల్ అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు: ప్రతిభ గల పేద విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ ముందంజలో ఉంటుందని

లయన్స్ జిల్లా క్యాబినేట్ ట్రెజరర్ నూకల వెంకటసాంబశివరావు అన్నారు. లయన్స్ క్లబ్ చేపట్టిన విద్యా ప్రోత్సాహక సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్, రవీంద్రభారతి స్కూల్లో ఇద్దరు విద్యార్థినులకు సై కిళ్ళ క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఇతర సభ్యులతో కలిసి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దినవహి ప్రసాద్, జిల్లాపరిషత్ హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, పీడి జీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-పమిడిముక్కల: మండలంలోని తాడంకి కపిలేశ్వరపురం ఉపాధ్యాయులకు సమావేశం జరిగింది. ఇంగ్లీష్ మీడియంలో విద్యను ఎలా బోధించాలి చార్టులు స్కెచ్ పెన్లతో ఎలా వేయించాలి

గుణింతాలు బాగాహారాలు చేయించడం ఉపాధ్యాయుల శిక్షణలో భాగవని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ, కృష్ణ, ప్రసాదరావు, కపిలేశ్వరం ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, తాడంకి ప్రధానోపాధ్యాయులు ఎలమంచిలి శివ నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-చల్లపల్లి

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతృప్తి స్పష్టంగా కనిపిస్తోందని వైసిపి చల్లపల్లి మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యన్నారాయణ (నాని) అన్నారు. మండల పరిధిలోని కొత్త మాజేరులో మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు, గ్రామంలో వైసిపి పతాకం ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసిన తీరు వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, గ్రామ ప్రముఖులు కళ్లేపల్లి లక్ష్మీనారాయణ, తమ్ము మనోజ్, డాక్టర్ బెల్లపు హరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ యద్ద జగదీష్, పీఏసీఎస్ చైర్మన్ అరజా శివశంకర్, పాగోలు మాజీ సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి ఏడుకొండలు, పార్టీ నాయకులు అల్లంశెట్టి మధు, పరుచూరి వెంకన్నబాబు, సాయిబాబు, మేరుగు రమేష్, కొల్లూరి ముద్దుకృష్ణ, వెనిగళ్ల తారక జగదీష్ పాల్గొన్నారు.

జీవన్ ఉత్సవ్ పాలసీ ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా భారతీయ జీవిత భీమా సంస్థ అత్యంత ఆకర్షణీయమైన 'జీవన్ ఉత్సవ్' నూతన పాలసీని ప్రవేశ పెట్టిందని మచిలీపట్నం సీనియర్ డివిజనల్ మేనేజరు డాక్టర్ జి. సుధాకర బాబు అన్నారు. ఈ నూతన పాలసీని బుధవారం ఎల్ఐసి డివిజన్ కార్యాలయంలో సుధాకర్ బాబు లాంఛన ప్రాయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారంటీడ్ ఎడిషన్ తో ప్రత్యేక ఆకర్షణ కల్గిన ఈ పాలసీని 90 రోజుల వయస్సు నుంచి 65 సం. వరకు తీసుకొనవచ్చన్నారు. డిపార్మెంటు కాల పరిమితి తర్వాత భీమా మొత్తంలో 10 శాతం చొప్పున జీవితాంతం ఆదాయం లభిస్తుందని, ఫ్లెక్సీ ఆప్షన్లో ప్రతి సంవత్సరం ఆకర్షణీయమైన చక్రవడ్డీతో ఆదాయం జీవితకాలం పొందే అవకాశం ఉందన్నారు. లోన్ సదుపాయంతో పాటు, జమ కూడిన మొత్తంలో 75 శాతం వరకూ సంవత్సరమునకు ఒక్కసారి పాలసీదారుడు తీసుకునే అవకాశం ఉందన్నారు. పాలసీ ఆవిష్కరణ తేదీన మచిలీపట్నం డివిజన్, అఖిల భారత స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజరు శివనాగ ప్రసాద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని మంగళాపురం పిఎసిఎస్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం చల్లపల్లి తాసిల్దార్ కే గోపాలకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు.

కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు, గోనె సంచుల నిల్వలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు ఐదుగురు రైతుల నుంచి రూ 15,08,614 విలువైన 684.8 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు సిబ్బంది తెలిపారు. 8770 గోనె సంచులు నిల్వ ఉన్నట్లు గుర్తించారు. రికార్డులు, స్టాక్ గోడౌన్‌లను సమాచార బోర్డును నిశితంగా పరిశీలించిన తహశీల్దార్.రైతులకు ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ప్రకారం పని చేయాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఇన్చార్జి సిఇఒ కె.కమలాకరరావు, విఆర్ఓ కె. నాగ మల్లేశ్వరి, టిఏ పి.పాండురంగారావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎల్.నవీన్ కుమార్, వివిఎ పి.నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోను ద్వారా తెలియజేయవలసిందిగా కోరారు. ప్రయాణికులు 995922 54 66 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సలహాలు సూచనలు అందజేయాలని కోరారు.

కూరగాయల రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-మోపిదేవి: అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధులతో కూరగాయల పంటలు పండించే రైతులకు బహుళ ప్రయోజనాలు కలగనున్నాయని ఉద్యానవన శాఖ అధికారి రమేష్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉత్తర చిరువోలు లంక గ్రామంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేళ్లమర్తిలంక సర్పంచ్ కొలసాని వెంకటకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొనగా రైతులు హాజరై కొత్త కొత్త విషయాలను తెలుసుకున్నారు. ఫార్మర్ ప్రొడక్షన్ ఆర్గనైజేషన్ ద్వారా గ్రామాలలో కలెక్షన్ సెంటర్ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ఏఐఎఫ్ పథకం కింద 15 లక్షలు మంజూరు చేస్తుందని అందులో 75 శాతం గవర్నమెంట్ భరించగా మిగిలిన 25 శాతం రైతులు సమకూర్చుకోవాలని వివరించారు. మండల పరిధిలో పామాయిల్ కొబ్బరి తోటలు సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది అన్నారు. బొప్పాయి జామ తదితర పండ్ల తోటలు పెంపకం రైతులు కూరగాయలు పండించే రైతులు వ్యవసాయ ఉత్పత్తుల సంఘాలుగా ఏర్పడి ఉద్యానవన శాఖ ద్వారా అందే ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు.

డ్రైన్‌లోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి-కోడూరు: డ్రైనేజీలోకి అదుపుతప్పి కారు దూసుకు వెళ్లిన సంఘటన కోడూరు మండలం వి.కొత్తపాలెం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం కోడూరు నుంచి అవనిగడ్డ వైపు వెళ్తున్న కారు ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో అదుపుతప్పి పక్కనే ఉన్న మురుగు కాలువలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తు కారులో ఉన్న ఇరువురికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోడూరు మండల ప్రజలు కోరుతున్నారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం అవనిగడ్డ తాసిల్దార్ పాత కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ మంగర శేషగిరిరావు తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి ఈ శిబిరం ప్రారంభమవుతుందని చెప్పారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి బంగారు పతక గ్రహీత హైదరాబాద్ బొండాడ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సిఎండి బొండాడ రాఘవేంద్రరావు సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు.

భవానీ దీక్షల విరమణపై సమీక్ష

దుర్గగుడిలో వివిధ అధికారులతో సమావేశమైన ఇఒ రామారావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి మహా మండపం నాల్గో అంతస్తులోని ఆలయ కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయంలో ఇఒ కె.ఎస్.రామారావు దేవస్థానంలోని అన్ని విభాగాల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణలు సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం, భక్తులకు దర్శనం, మెరుగైన సౌకర్యాలు అందించేందుకు గానూ పలు విభాగాల వారు తీసుకోవలసిన చర్యలపై చర్చించామన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బుద్ధా వెంకన్న తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గం బుద్ద వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 52వ డివిజన్‌కు చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త కూరాకుల జానకి మరణించారు. ఈ నేపథ్యంలో వారి పెద్దకర్మ నిమిత్తం ఆమె అక్క, నారెళ్ల రామలక్ష్మికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి ఉత్తరాంధ్ర జిల్లా ఇన్‌చార్జ్ బుద్ద వెంకన్న బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), తుపాకుల రమణమ్మ, బూదాల నంద కుమారి, బొకం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి. టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈనెల 30వ తేదీ గురువారం ఉదయం 9.00 గంటల నుండి 10.00 గంటల వరకు భవానీపురం టీచర్స్ కాలనీ, హెచ్‌బిజి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బూడిద నుంచి ప్రజలను రక్షించండి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ) వి.టి.పి.యస్ నుండి వెలువడే కాలుష్యంపై మరియు ఇతర సమస్యలపై చీఫ్ ఇంజనీర్ గారికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో ప్రధాన అంశాలుగా అడ్డగోలుగా నిర్వహిస్తున్న బూడిద మిషన్లపై చర్యలు తీసుకోవాలని, పరిమితికి మించిన లోడింగ్లను అరికట్టాలని,స్థానిక లారీ యజమానులకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. అంతేకాకుండా కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని విరివిగా కాలుష్య ప్రభావిత ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, నూతన యూనిట్లో స్థానికులకు ఉద్యోగ ప్రాధాన్యత ఇవ్వాలని, గత 5 సంవత్సరాల నుండి 15 కోట్లు రూపాయలు రావాల్సిన సి.ఎస్.ఆర్ నిధులను తక్షణమే మంజూరు చేసి ఆ నిధులతో మొట్టమొదట హమీగా తుమ్మలపాలెం గ్రామంలోని రెండు కెనాల్ వంతెనలను నిర్మించాలని బి కాలనీ లో నూతన ఆడిటోరియం నిర్మించాలని కోరారు. దీనిపై స్పందించిన చీఫ్ ఇంజనీర్ త్వరలోనే మీరు చెప్పిన అంశాలపై దృష్టి పెడతామని హమీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, కొండపల్లి జనసేన పార్టీ మున్సిపల్ నాయకులు ఎర్రం శెట్టి నాని, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు మరియు ఎంపిటీసీ సభ్యులు పోలిశెట్టి తేజ మరియు జనసేన నాయకులు పార్థసారథి,సుజాత, హరీష్,రామాంజనేయులు,బాల పాల్గొనడం జరిగింది.

వికలాంగుల ప్రతినిధి తెనాలి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం: మండల వికలాంగుల అధ్యక్షుడు తెనాలి నాగేశ్వరరావు (70) మృతి చెందారు. భార్య, కుమారుడు, కుమార్తె. గత వారం రోజులుగా అస్వస్థకు గురైన నాగేశ్వరరావు బుధవారం మృతి చెందారు. 4 దశాబ్దాలుగా మండల పరిషత్ ఎదుట ఉన్న స్వాతంత్ర సమరయోధుల స్థూపం వద్ద కూర్చొని మండల వ్యాప్తంగా వచ్చిన వికలాంగులకు ఉడతా'భక్తి సాయం చేస్తుండేవాడు. మతదేహాన్ని పలువురు నాయకులు, అధికారులు, సందర్శించి నివాళు లు అర్పించారు.

40, 51 డివిజన్లలో ఎంఎల్ఎ ముఖాముఖి

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో 40, 51వ డివిజన్లలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్నికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సచివాలయంలో అమర్చిన పేదలకు చేకురిన లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జండా దిమ్మను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పెద్దలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ యరర్ర ఆంజనేయ రెడ్డి, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెలంపల్లి, కార్పొరేటర్లు ఆంజనేయ రెడ్డి, మరుపిళ్ళ రాజేష్

విద్యార్థులు ఫోన్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : విద్యార్థులు ఫోన్‌కు దూరంగా ఉండాలని జివి అకాడమీ విద్యాసంస్థల అధినేత వెంపాటి గోపీచంద్ తెలిపారు. స్థానిక తోటమూలలో ఉన్న అకాడమీలో బుధవారం సాయంత్రం పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇతరత్రా వ్యాపకాలు ఉండకూడదన్నారు. ఈ విషయాలను పాఠశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు విధిగా పాటిస్తే బిడ్డల భవిష్యత్తు బెట్టింపు అవుతుందని తెలిపారు. తమ పాఠశాలలో ఉన్న విద్యార్థులంతా మంచి భవిష్యత్తుకు ఎదగాలని గోపీచంద్ కాంక్షించారు. విద్యార్థులంతా చదువులో విజయాన్ని సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు హెచ్‌ఒడి నారెడ్ల కల్యాన సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న గోపీచంద్

కాపులకు పెద్దపీట : వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి - భవానీపురం : కాపులకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీటవేసిందని పలువురు వైసీపీ కార్పొరేటర్లు, కాపు నాయకులు చెప్పారు. బుధవారం భవానీపురంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాపుల ద్రోహులు టిడిపి నాయకులని మండిపడ్డారు. ఈ సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ కాపు కులానికి మంచి చేసిన ఏకైక పార్టీ వైసిపి అని కొనియాడారు. విజయవాడలో కాపులకు కార్పొరేటర్ సీట్లు ఇచ్చి వెలంపల్లి, మల్లాది, దేవినేని దగ్గరుండి గెలిపించారన్నారు. వాళ్ళపై బురద చల్లడం సబబు కాదన్నారు. సీనియర్ కార్పొరేటర్ యలకల చలపతిరావు మాట్లాడుతూ కాపులకు మంచి చేసిన వ్యక్తులు నాడు రాజశేఖర్ రెడ్డి నేడు జగన్ మోహన్ రెడ్డి అనికొనియాడారు. అన్ని సామాజికవర్గాలను సమానంగా చూసే వ్యక్తి వెలంపల్లి శ్రీనివాసరావు అని కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గంలో కాపు కమ్యూనిటీ హాల్‌కి నిధులు కేటాయించిన ఏకైక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, సీనియర్ కాపు సంఘం నాయకులు రాష్ట్ర వైకాపా సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, భీమిశెట్టి ప్రవల్లిక, మైలవరపు మాధురి లావణ్య, నాయకులు అత్తలూరి పెద్ద బాబు, మైలవరపు కృష్ణ, పదిలం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు

ఉచితంగా ఉజ్వల వంటగ్యాస్ కనెక్షన్లు

శ్రీ భవానీ గ్యాస్ కంపెనీ అధినేత గద్దె హరిబాబు

ప్రజాశక్తి - భవానీపురం : తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి వంట గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం కింద వంటగ్యాస్ కెనెక్షన్లను అందజేస్తున్నట్లు శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె హరిబాబు చెప్పారు. బుధవారం విద్యాధరపురంలోని శ్రీ భవానీ గ్యాస్ కంపెనీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఉజ్వల పథకం లబ్ధిదారులకు వంట గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గద్దె హరిబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం ద్వారా వంట గ్యాస్ కనెక్షన్లు లేని వారు ఎవరు ఉండకూడదు అన్న లక్ష్యంతో నిరుపేద వర్గాలవారి కోసం ప్రధానమంత్రి ఉజ్వల పథకం క్రింద వంట గ్యాస్ కనెక్షన్లు లేని నిరుపేదలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్ అందజేస్తున్నామని వివరించారు. ఇప్పటికే వంట గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులు తమ గ్యాస్ కంపెనీ వద్దకు వచ్చి ఆధార్ కార్డు జిరాక్స్ గ్యాస్ బుక్ జిరాక్స్ అందజేసి వేలిముద్ర వేయాలని అప్పుడే వంటగ్యాస్ సబ్సిడీ వారి బ్యాంకు ఖాతాలో జమవుతుందని వివరించారు. వంట గ్యాస్ సిలిండర్‌ను ఇంటి వద్ద డెలివరీ తీసుకునే సమయంలో సిలిండర్ బరువు, సీల్ గమనించాలని వినియోగదారులను కోరారు. వినియోగదారుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు హరిబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ మంఠేష్వా, శ్రీ భవాని గ్యాస్ కంపెనీ మేనేజర్ నీలిమ, సిబ్బంది పాల్గొన్నారు.

1 నుండి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే డిసెంబర్ 2023 టర్మ్ ఎండ్ పరీక్షలు డిసెంబర్ 1వ తేదీ నుండి 2024 జనవరి 9 తేదీ వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో ఏడు పరీక్షా కేంద్రాలను విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, ఆదోని, అనంతపురంలలో ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన అభ్యర్థులందరికీ హాల్ టికెట్స్‌ను ఇగ్నో వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచబడ్డాయని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్‌ని ఇగ్నో విశ్వ విద్యాలయపు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించొచ్చని తెలియచేశారు.

బంగారం చోరీకి యత్నం

పోలీసులకు పట్టించిన షాపు యాజమాన్యం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణం, మెయిన్‌రోడ్‌లోని పలు బంగారం షాపుల్లో చోరీకి పాల్పడేందుకు వచ్చిన ఆగంతకులను గుర్తించిన షాపుల యజమానులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. సేకరించిన వివరాలు ప్రకారం ఐదుగురు వ్యక్తులు ఒకరి తర్వాత ఒకరు బంగారం షాపులోకి వెళ్లి వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లుగా బేరం ఆడారు. షాపుల యజమానులు వారి యొక్క కదలికను పసిగట్టి వీళ్లు కొనుగోలు చేయ డానికి రాలేదని భావించి వారిని నిల దీశారు. దీంతో వాళ్లు పారిపోయే ప్రయ త్నంలో నిందితుల్లో ఒకరు హెల్మెట్, ఒకరు క్యాప్ పెట్టుకొని బైక్‌పై వెళ్తున్న వారిని షాప్ యజ మానులు పట్టుకోగా ఒక వ్యక్తి తప్పించుకోగా మరొక వ్యక్తిని పోలీసులకు అప్ప చెప్పారు.

టోర్నమెంట్ సెలక్షన్ ట్రైల్స్

ప్రజాశక్తి - తిరువూరు : కృష్ణా యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ట్రైల్స్‌లో పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుశీలరావు తెలిపారు. 27, 28 తేదీల్లో మైలవరంలోని లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 4వ స్థానం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారని చెప్పారు. వీరిలో బిఎ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి మహేష్ యూనివర్సిటీ టీంకు అర్హత సాధించాడని, డిసెంబర్ 22 నుండి 25 వరకు తేదీల్లో కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీలో జరిగే వాలీబాల్ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో ఆడతాడని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా ఆపాలని నిరసన

దేవినేని ఉమా, పలువురు టిడిపి నేతల అరెస్ట్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ వద్ద లాంచీల, పడవల రేవు వద్ద ఇసుక అక్రమ రవాణాను ఆపాలంటూ టిడిపి నేత దేవినేని ఉమా బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. టిడిపి కౌన్సిలర్లు, నేతలతో కలిసి దేవినేని ఉమ ఇసుక డంప్‌పై బైఠాయించారు. ఇసుక అక్రమాలపై టీడీపీ ఆందోళన బాట పట్టింది. ఆందోళనలో భాగంగా ఇబ్రహీంపట్నంలో దేవినేని ఉమా నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా ఇబ్రహీంపట్నంలో ఫెర్రీలో ఇసుక కుప్పలపై కూర్చుని దేవినేని ఉమా నిరసన తెలిపారు. ఈ నిరసనలో టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా వచ్చి మద్దతు తెలిపారు. మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డికి వీడియో కాల్ చేసి దేవినేని ఉమా ఇసుకను చూపించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వైసిపి దొంగలపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు ఆందోళనను విరమించబోమని దేవినేని ఉమామహేశ్వర రావు హెచ్చరించారు. అనంతరం పోలీసులు ఉమాను, నాయకులను అరెస్ట్ చేసి ఇబ్రహీం పట్నం, భవానీపురం, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. విజయవాడ వెస్ట్‌జోన్ ఏసిపి హనుమంతరావు భవానీపురం ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎస్‌ఐలు ధర్నా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.

ఫెర్రీ ఘాట్ వద్ద నిరసన తెలుపుతున్న దేవినేని ఉమా

అక్రమాలను అరికట్టండంటూ పోలీసుల కాళ్లు పట్టుకుంటున్న టిడిపి కౌన్సిలర్ విజయలక్ష్మి

మీ కాళ్ళు మొక్కుతాం సారూ....

ఇబ్రహీంపట్నం ఫెర్రీలో టిడిపి నేత మాజీ మంత్రి దేవినేని ఉమా అరెస్టు సమయంలో మీ కాళ్ళు పట్టుకుంటాం సార్ అక్రమాలను అరికట్టి చట్టాన్ని కాపాడాలని టిడిపి మహిళా కౌన్సిలర్ ధరణి కోట విజయలక్ష్మి పోలీసుల పాదాలకు మొక్కడం చర్చనీ యాంశంగా మారింది.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

పారిశ్రామికాభివృద్ధికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాను పారిశ్రామికంగా అభివద్ధి పరిచేందుకు అన్ని విధాల కషి చేస్తామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు.కష్ణాజిల్లాలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ఆధ్వర్యంలో రూ.8.17 కోట్ల వ్యయంతో (భారత ప్రభుత్వం 5.07 కోట్లు, ఏపీఐఐసీ 3.10 కోట్లు) మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో జ్యూయలరీ పార్క్ లో మౌలిక వసతులు ఆధునీకరణ పనులు ప్రారంభోత్సవం, గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలో రూ..14.70 కోట్ల వ్యయంతో (భారత ప్రభుత్వం రూ.10.29 కోట్లు, ఏపీఐఐసీ 4.41 కోట్లు) ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్ 3 మౌలిక వసతుల అభివద్ధి పనుల శంకుస్థాపన రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా నిర్వహించగా, ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్సో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎమ్మెస్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, డి ఆర్ ఓ పెద్ది రోజా, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్. వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, జువెలరీ పార్క్ ప్రతినిధులు జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీకి వ్యాన్ బహూకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ (ఆప్కాబ్) కృష్ణా విశ్వవిద్యాలయంకు టాటా మేజిక్ వాహనంను బహూకరించారు. బుధవారం విశ్వవిద్యాలయం లో జరిగిన కార్యక్రమంలో వాహనం తాళాల ను ఆప్కాబ్ చీఫ్ జనరల్ మేనేజర్ వెంకటరత్నం కృష్ణా విశ్వవిద్యాలయం ఆచార్య జి జ్ఞానమణి కి అందచేశారు. ఈ సందర్భముగా ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి మాట్లాడుతూ అప్కాబ్ ముందుకొచ్చి విశ్వవిద్యాలయం కు వాహనం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీజిఎం వెంకటరత్నం మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమం లో భాగంగా నాలుగు లక్షల విలువ గల వాహనాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, మేనేజర్ కుమార్, రిజిస్ట్రార్ డా వీర బ్రహ్మాచారి, ఫైనాన్స్ అధికారి రతన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం: విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ వీరపనేనిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో న్యూ లైన్ ఎరెక్షన్ వర్క్ నిమిత్తం 30న ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు వీరపనేనిగూడెం, తెంపల్లి, బల్లిపర్రు, మెట్లపల్లి, కంద్రిక, కొత్తగూడెం, చిక్కవరం, చింతగుంట, బిబి గూడెం, గొల్లనపల్లి ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

భూ వివాదంలో వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-గన్నవరం: మండలంలోని కేసరపల్లి పంచాయతీ పరిధిలో భూమిలోకి వెళ్లే దారి దురాక్రమణ జరిగిన వ్యవహారంలో అదేమని ప్రశ్నించిన వ్యక్తిపై కొంతమంది హత్యాయత్నం చేసినట్లు బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదయింది. ప్రవాస ఆంధ్రుడు కొడాలి ఏకాంబరరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసరపల్లి పంచాయతీ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 32/4ఏ నందు 55 సెంట్లు భూమి వారసత్వంగా ఏకంబరరావుకు వచ్చింది. నేను సాఫ్ట్వేర్ ఉద్యోగ రీత్యా అమెరికా, కెనడా, యూరోప్ దేశాలలో సుమారు 30 సంవత్సరాలుగా నివాసం ఉన్నాడు. ఈ క్రమం లో అతనికి చెందిన ఈ పై భూమి, భూమిలోకి వెళ్ళే మార్గాన్ని కొందరు ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించారు. దీనిపై గతంలో రెవెన్యూ, పంచాయతీ అధికారులతో పాటు పోలీస్ శాఖకు కూడా పలు ఫిర్యాదులు చేశారు. స్పందించిన రెవెన్యూ అధికారులు సర్వే చేయించి సర్వే రిపోర్ట్ లో ఆక్రమణలు, నాకు చెందిన భూమి లో ఉన్నట్లు గుర్తించి ఆక్రమణదారులకు నోటీస్ లు కూడా అందచేశారు. ఇది ఇలా ఉండగా 25వ తేదీన పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణలో నా భూమిని శుభ్రం చేసుకున్నాను. 29 న ఉదయం కొందరు నా భూమిలోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం అందటం తో అక్కడికి వెళ్ళగా ఆక్రమణదారురాలైన మెదరమెట్ల రాజ్యలక్ష్మి అనే మహిళ దాడి చేసినది. ఈ క్రమంలో గతంలో నా స్థలం పొరుగున ఉన్న పవన్ వద్ధాశ్రమం ఎదుట రోడ్ను ఆక్రమిస్తున్న జేమ్స్ కట్టడం పై పంచాయతీ అధికారులు ఫిర్యాదు చేయగా వారు తొలగించారు. దానిపై కక్ష పెంచుకున్న జేమ్స్ ప్రస్తుతం రాజ్యలక్ష్మిని అడ్డం పెట్టుకుని కొడవలితో ఏకాంబరరావుపై దాడికి పాల్పడ్డాడు. ఆసుపత్రిలో వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం చికిత్స పొందుతూ ఘటన పై ఫిర్యాదు చేసారు. తన పై హత్యాయత్నానికి పాల్పడిన జేమ్స్ తో పాటు ఎదురుదాడి చేసిన మెదరమెట్ల రాజ్యలక్ష్మి, రత్నాకర్, బెల్లంకొండ విష్ణువర్ధన్ రావు, కుమారుడు బొట్టు (వట్టు) వెంకటరావు, వరలక్ష్మి కుమారుడు శ్రీనివాస్ సంబంధితులు పై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. గన్నవరం సిఐ ఆధ్వర్యంలో కేసు విచారిస్తున్నారు.

కోస్తా మురళీకృష్ణకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి-కలెక్టరేట్

ఇనిస్టూట్ ఆఫ్ వ్యాల్యూయర్స్ ఉత్తమ చైర్మన్గా మచిలీపట్నం ఇంజనీర్ కోస్తా మురళి కృష్ణ జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. ఇంజనీరింగ్, వ్యాల్యూషన్లో విశేష ప్రతిభ కనబరిచినందుకు మురళీకృష్ణకు ఇండియన్ వాల్యూస్ గ్లోబల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన గ్లోబల్ వ్యాల్యూషన్ సమ్మిట్లో ఈ అవార్డు అందించారు. మురళీకృష్ణ చైర్మన్గా ఉన్న ఎపి ఇనిస్టూట్ ఆఫ్ వాల్యూషన్ విజయవాడ బ్రాంచికి జాతీయ స్థాయిలో మోస్ట్ ఎమర్జింగ్ అవార్డు లభించింది. బ్యాంకు లోన్స్కి అంచనాలు వేయడం, విలువలు కట్టడానికి స్థాపించబడిన ఈ సంస్థకు జాతీయ స్థాయిలో 80 బ్రాంచిలు కలిగి ఉంది. 81 వేల మంది ఇంజనీర్లు సభ్యులున్నారు.

శిశుగృహలో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా): కృష్ణాజిల్లాలోని డిసిపియు యూనిట్, శిశు గృహలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎస్.సువర్ణ తెలిపారు. డిసిపియు యూనిట్ నందు డిసిపిఓ (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) 1, ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్స్టిట్యూషనల్ కేర్) 1, ప్రొటెక్షన్ ఆఫీసర్ (నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్) 1, లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ 1, కౌన్సిలర్ 1, అకౌంటెంట్ 1, సోషల్ వర్కరు2 (ఓసి-1, ఎస్సి-1) అవుట్ రిచ్ వర్కర్-1 (ఓసి), శిశు గృహ మచిలిపట్నంలో సోషల్ వర్కర్ 1, డాక్టర్ పార్ట్ 1, ఆయాలు 2 (ఓసి 1, ఎస్సి1), చౌకి దార్ పోస్టులకు అర్హత కలిగిన వారు జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. మిషన్ వాత్సల్య స్కీంలోని పోస్టులకు కూడా కాంట్రాక్టు పద్ధతిపై పని చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. http//krishna.ap.gov.in వెబ్సైట్లో ఖాళీపోస్టుల వివరాలు పొందుపరచటం జరిగిందన్నారు. దరఖాస్తులను జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారిణి కార్యాలయం, డోర్. నెం. 6-93, ఎస్ఎస్ఆర్ అకాడమి రోడ్, ఉమాశంకర్ నగర్ ఒకటో లైన్, కానూరుకు డిసెంబర్ 7 సాయంత్రం ఐదు గంటల్లోపు రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపాలని కోరారు.

పశు వైద్యరంగం అభివృద్ధికి కృషి చేయాలి

పద్మశ్రీ డాక్టర్ సోసమ్మ ఐపే

ప్రజాశక్తి-ఉంగుటూరు: పశువైద్య రంగంలో జరుగుతున్న వివిధ పరిశోధనలను ఈ కాన్ఫరెన్స్ ద్వారా భావితర పశు వైద్యులు స్ఫూర్తిదాయకంగా తీసుకొని దేశంలో పశువైద్య రంగం అభివృద్ధికి పాటుపడాలని పద్మశ్రీ డాక్టర్ సోసమ్మ ఐపే అన్నారు బుధవారం మండలంలోని ఆత్మకూరు స్వర్ణ భారతి ట్రస్ట్ నందు ప్రారంభమైన జాతీయ మహిళా పశువైద్యుల సంఘం కాన్ఫరెన్స్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సోసమ్మ మాట్లాడుతూ దేశంలో నేటికీ 55 శాతానికి పైగా మహిళలు పాడి పరిశ్రమపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని వారికి పశు వైద్యులుగా పశువైద్య రంగంలో జరుగుతున్న వివిధ పరిశోధనలను తెలుసుకొని పశుపోషణకు సహాయపడటం కోసం పశు వైద్య వత్తిని ఎంచుకొని ప్రతి సంవత్సరం 65 శాతం మంది యువ మహిళలు ఈ వత్తిలో ప్రావీణ్యం పొందుతున్నారని వారందరికీ నా తరపున కతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు మహిళలుగా ఇంత పెద్ద సంఖ్యలో పశువైద్యులుగా ముందుకు రావడం చూసి నేను చేసిన పశు వైద్య వత్తిపట్ల మరింత గౌరవం పెరిగిందని అన్నారు దేశంలో మహిళలు వివిధ హెూదాలలో పశువైద్య సేవకులుగా మరింత ముందుకు రావాలని పశుపోషణ పట్ల రైతులకు అవగాహన కల్పించి మానవ జీవితంలో పశుపోషణ ఒక భాగంగా ఉండాలని ఉండేందుకు కషి చేయాలని అన్నారు శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం

మరియు జాతీయ మహిళా పశువైద్యుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పశు వైద్య కళాశాల గన్నవరం వారు వైవిధ్యం సమానత్వం మరియు సమగ్రత ద్వారా ఒక ఆరోగ్యం వైపు పశువైద్య వత్తిని బలోపేతం చేయాలని తలపెట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరలోహ్మయ్య డాక్టర్ మధుస్వామి డాక్టర్ లతా మంగేష్కర్ ఆంధ్ర షుగర్స్ డైరెక్టర్ మల్లపూడి నరేంద్రనాథ్ డాక్టర్ బి వి ఎస్ కిషోర్ డాక్టర్ బి సుబ్రహ్మణ్యేశ్వరి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం: విద్యార్థుల్లోని సృజనకు పదును పెడితే ఏ రంగంలోనైనా నైపుణ్యాన్ని సాధించటం సులభ సాధ్యమని సెయింట్ జోన్స్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోషకుమార్ తెలిపారు. అందుకే తమ విద్యా సంస్థల విద్యార్థులలోని ఆసక్తిని బాల్యంలోనే పసిగట్టి అయా రంగాల్లో శిక్షణ ఇవ్వడం మౌంట్ పోర్టు విద్యాసంస్థల ప్రత్యేకతని పేర్కొన్నారు. బుధవారం పాఠశాల విద్యార్థులు యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కళాశాల వారు సయుక్తంగా బాలల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో పాల్గొని తమ ప్రతిభను సాటిన విద్యార్థుల అభినందన కార్యక్రమం జరిగింది. సబ్ జూనియర్ విభాగంలో జి. యల్ లెవియానా తతీయస్థానం, జూనియర్ విభాగంలో బి. సుశాంత్, జి నవయాన్ రెడ్డి ద్వితీయస్థానం, సీనియర్ కేటగిరిలో బి సూరజ్ తృతీయ స్థానం పొంఎవరని స్థానిక వి.యస్.సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రెవ. బ్రదర్ జిమ్మీకురియేకోస్, పాఠశాల రెవ.బ్రదర్. భల్లాజోసఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'దళిత శంఖారావాన్ని విజయవంతం చేయాలి'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వైసిపి ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న అరాచకాలను, దమనకాండను నిరసిస్తూ గురువారం విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద గల లారీ ఓనర్స్ అసోసియేషన్ కన్వెన్షన్లో జరిగే అఖిలపక్ష దళిత సంఘాల దళిత శంఖారావంను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పిలుపు నిచ్చారు.తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మేనమామ అంటూ గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో దళితులపై జరుగుతున్న దమన కాండ కనబడుట లేదా ప్రశ్నించారు.అలాగే పేరుకే పదవులు తప్ప ఎటువంటి అధికారాలు లేని వారిగా వైసిపి ప్రభుత్వంలో దళిత మంత్రులు ఉన్నారని వారు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపకుండా వారి సొంత రాజకీయ ప్రయోజనం కోసం ఉండడం సిగ్గుచేటన్నారు. కార్పొరేటర్ దేవరపల్లి అనిత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో దగా పడిన ప్రతిఒక్క దళితులు రేపు దళిత శంకరవం కు వచ్చి విజయవంతం చేసి రాష్ట్రంలోని దళితులందరు ఏకమై ఈ జగన్ మోహనరెడ్డిని గద్దె దించాలన్నారు. దళితుల పంతం -వైసీపీ అంతం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అధికార ప్రతినిధి కలపాల కిషోర్, చీలి సుమన్,టౌన్ మహిళా ప్రెసిడెంట్ నలిగిలి వసంత కుమారి, చిట్టురు యువరాజు, జుజ్జువరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం 50వ డివిజన్లో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ పరామర్శించార. బాధిత కుటుంబాలకు రూ.15 చొప్పున రూ.30 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, గళ్ల తిమోతి, వంపుగడవల చౌదరి పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: బాల్యవివాహాల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ కోరారు. మండలంలోని శేరీదగ్గుమిల్లి గ్రామంలో బుధవారం గ్రామ సమైక్య మహిళలచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జన్ను లక్ష్మీరాణి, బోట్ల వీరమ్మ, ఈవోపీఆర్టి దిలీప్ కుమార్, సచివాల సెక్రెటరీ విజయ్ పాల్గొన్నారు.

ముగురుశుద్ధి వాహనాలకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం కింద స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపికైన జిల్లాలోని లబ్ధిదారులకు పంపిణీ చేసే 20 మురుగు శుద్ధి వాహనాలను (వాక్యూమ్ సక్షన్ బేసిడ్ డిస్లడ్జింగ్ వేహికల్స్) బుధవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ ఎస్ డిల్లీరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మురుగునీరు, చెత్త నిర్మూలనకు మురుగుశుద్ధి వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. స్వచ్ఛత ఉద్యమి యోజనలో భాగంగా ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి ఆర్థిక సాయంతో రాష్ట్ర షెడ్యూలు కులాల ఆర్థిక సంస్థ వారు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు 3 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన డిస్లడ్జింగ్ మురుగుశుద్ధి వాహనాలను మంజూరు చేసినట్లు తెలిపారు. వాహనం విలువ రూ. 31.67 లక్షలు కాగా, దీనిలో సబ్సిడీ కింది రూ.15.06 లక్షలు, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి రుణం కింద రూ.16.61 లక్షలు ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ ఎన్. రవికుమార్, ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రలీల పాల్గొన్నారు.

పెండింగ్ లేకుండా ఓటర్ల అభ్యంతరాల పరిష్కారం : డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : సంక్షిప్త ఓటర్ల జాబితాకు సంబంధించి నమోదవుతున్న అభ్యంతరాలు, క్లయిమ్‌లను పెండింగ్ లేకుండా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు అన్నారు. ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో భాగంగా బుధవారం ఆయన కలెక్టరేట్లో ఓటర్ల జాబితాపై జరుగుతున్న వివిధ ప్రక్రియలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 2,3 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ఆ తేదీల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బిఎల్‌వోలు ఆయా పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉంటారని చెప్పారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన నాటి నుండి డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలు, క్లయిమ్‌లు, కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి ఫారం 6, 7, 8 దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు.

రాజకీయ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లలో నమోదవుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. డిసెంబర్ 26 నాటికీ పెండింగ్ లేకుండా అన్ని దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఫారం 6కు సంబంధించి ఇప్పటి వరకు ఆఫ్లైన్, ఆన్లైన్లలో 17,034 దరఖాస్తులు రాగా, క్షేత్రస్థాయిలో విచారించి అంగీకరించిన 10,764 దరఖాస్తులను, ఫారం 7కు సంబంధించి 24,126 దరఖాస్తులు రాగా, 19,071 దరఖాస్తులను, ఫారం 8లో 45,707 దరఖాస్తులు రాగా, 35,110 దరఖాస్తులను ఈ-రోల్‌లో అప్డేట్ చేశామని చెప్పారు. ఈ సమావేశంలో వైసిపి ప్రతినిధి పి.రాజశేఖర్, టిడిపి ప్రతినిధి ఎల్ శివరామప్రసాద్, సిపిఎం ప్రతినిధి డి.వి.కృష్ణ, సిపిఐ ప్రతినిధి దోనేపూడి శంకర్, బిజెపి ప్రతినిధి పి.వి.శ్రీహరి, ఎఎపి ప్రతినిధి కె.పరమేశ్వరావు, ఐఎన్‌సి ప్రతినిధి వై.ఏసుదాస్, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, డీటీ రాజేశ్వరి పాల్గొన్నారు.

ఇంటి వద్దే నిత్యావసర సరుకులు పంపిణీ చేయండి : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : కార్డుదారులకు ఇంటి వద్దే నిత్యావసర సరుకులను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. నగరంలోని ఆరండల్‌పేట బిఆర్ అంబేద్కర్ భవన్‌లో యండియు ఆపరేటర్లు, చౌకధరల దుకాణ డీలర్లు, పౌరసరఫరాల అధికారులు సిబ్బందితో నిత్యావసర సరుకుల పంపిణీపై బుధవారం జెసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెలా కార్డుదారులకు నిత్యావసర సరుకులను మొబైల్ డిస్పెర్సింగ్ యూనిట్ (యండియు) వాహనాల ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా డిసెంబర్ 1 నుండి అన్ని యండియు వాహనాల ఆపరేటర్లు ఉదయం 7 గంటల నుండే కార్డు దారుల ఇంటి వద్దనే సరుకులను పంపిణీ చేయాలని ఆదేశించారు. పౌరసరఫరాల అధికారులు, యండియు ఆపరేటర్లు, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని వాలంటీర్లతో సమన్వయం చేసుకుని ఆయా కార్డుదారుల పరిధిలో పంపిణీకి అనువుగా ఉండే 5 నుండి 10 ప్రదేశాలను గుర్తించాలన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో పంపిణీ జరిగే విషయాన్ని ముందుగా వాలంటీర్ల ద్వారా కార్డుదారులకు తెలియజేయాలన్నారు. ఈసమావేశంలో డిఎస్‌వో జి.మోహన్‌బాబు, ఎఎస్‌వో ధనుంజయరెడ్డి, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు, ఎస్‌పి షాపు డీలర్లు, యండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

21న రసాయన విపత్తు మాక్‌డ్రిల్

ప్రజాశక్తి - విజయవాడ : పరిశ్రమల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, ముఖ్యంగా రసాయన పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు డిజస్టర్ మేనేజ్‌మెంట్ ఉన్నతాధికారులకు వివరించారు. రసాయన విపత్తు సంభవిస్తే నష్టాన్ని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు అనుసరించాల్సిన ప్రణాళిక అమలును పరీక్షించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ), ఏపీ రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) నిర్వహించనున్న మాక్‌డ్రిల్‌పై ఆయా సంస్థల ఉన్నతాధికారులు బుధవారం 11 జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు, రసాయన పరిశ్రమల యాజమాన్యాలు తదితరులతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశం అనంతరం కలెక్టర్ డిల్లీరావు జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ డిసెంబర్ 19న టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్, 21న రాష్ట్రస్థాయి మాక్‌డ్రిల్ జరగనున్నాయని వివరించారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలోని ఆర్చ్ లేబొరేటరీలో మాక్‌డ్రిల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈసమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్‌వో ఎస్.వి. నాగేశ్వరరావు, డియంఅండ్‌హెచ్‌వో యం.సుహాసిని, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుధాకర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాస్, పంచాయితీరాజ్ ఎస్ఇ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

చేతులు దులుపుకుందని, వైయస్సార్ చేయూత ద్వారా రూ.18 వేల చొప్పున ఏటా 50 లక్షల మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు సీఎం జగన్ మేలు చేస్తున్నారన్నారు. మత్స్యకారులకు మేలు చేస్తూ 9 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నారని చెప్పారు. విశాఖలో బోట్లు కాలిపోతే నాలుగు రోజుల్లోనే ఆదుకున్నారని కొనియాడారు. ఎంఎల్ఎ హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ మైనార్టీల బాగోగులు చంద్రబాబు చూసుకోలేదని, వైయస్సార్ సీఎం అయిన తర్వాత ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చారని గుర్తుచేశారు. ఇవాళ మైనార్టీల పిల్లలు మచిలీపట్నం నుంచి ఆస్ట్రేలియా, దుబాయ్ వరకూ వెళ్లి కోటీశ్వరులయ్యారని, అందుకు కారణం వైఎస్ఆర్ అని అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక్క ఎంఎల్ఎ, ఎంఎల్‌సి, మంత్రి పదవులు కూడా ఇవ్వలేదన్నారు. సిఎం జగన్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని కులాల వారిని బలోపేతం చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి లంచాలు ఇవ్వాల్సిన పని లేకుండా వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎంఎల్ఎలు పేర్ని నాని, కైలే అనిల్‌కుమార్, ఎంఎల్‌సిలు మర్రి రాజశేఖర్, పోతుల సునీత, ఉమ్మడి కృష్ణాజిల్లా జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైసిపి యువ నాయకుడు పేర్ని కిట్టు తదితరులు పాల్గొన్నారు.

పత్తి ధరలు పతనం

పత్తి సగటున రూ.6200కు కొనుగోలు చేసి గుంటూరు తరలించి రూ.7 వేలకు అమ్ముకుంటున్నారు. ఖర్చులు పోను క్వింటాకు రూ.500 వరకు లాభం పొందుతున్నారు. ఏడాది మొత్తం పత్తిపంట సాగు కోసం వేలకు వేలు పెట్టుబడి పెట్టి, ఇంటిల్లిపాదీ నానా చాకిరి చేసిన రైతులు గిట్టుబాటు కాక నష్టపోతుంటే, ప్రైవేటు వ్యాపారుల మాత్రం సీజన్‌లో పత్తి వ్యాపారం చేస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారు.

దిగుబడీ తక్కువే

ఈఏడాది ఎన్టీఆర్ జిల్లాలో పత్తి పంట ఆశాజనకంగా లేకపోవటంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. వర్షాభావం నేపథ్యంలో పంట ఎదుగుదల లోపించింది. కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఈ ఏడాది సుమారు 20 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. కౌలు, వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు పురుగుల మందులు, కూలిల కలిపి ఇప్పటి వరకు రూ.30 వేల వరకు పెట్టుబడి అయిందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు సగటున 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాలి. అయితే వర్షాభావం వల్ల పంట దిగుబడి తగ్గింది. సగటున 6 క్వింటాళ్ల కూడా రాదని, ప్రస్తుతం ఎకరాకు 3 నుండి 4 క్వింటాళ్ల మాత్రమే ఇంటికి చేరిందని రైతులు చెబుతున్నారు. మరో మూడు నుండి నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రాదని రైతులు పేర్కొంటున్నారు. చేతికి వచ్చిన పంట కూడా సిసిఐ కొనుగోలు చేయకపోవటంతో ప్రైవేటు వ్యాపారులకు తెగనమ్ముకొని నష్టపోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

జనవరికి 19,489 గృహాలు పూర్తి చేయండి

రూపొందించుకోవాలన్నారు. లేఅవుట్లలో రహదారులు, విద్యుత్, నీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను ఇప్పటికే పూర్తి చేసినట్లు చెప్పారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఇటుక, ఐరన్ వంటి మెటీరియల్‌ను అందించినట్లు చెప్పారు. నిర్మాణ కాంట్రాక్టర్లతోను, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని నిర్మాణంలో వేగం పెంచాలన్నారు. మండల పరిధిలోని గ్రామ సచివాలయాల వారీగా నిర్మాణాలను విభజించుకుని పనుల ప్రగతిని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ-2024లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల నాటి నుండి నమోదవుతున్న అభ్యంతరాలు, క్లయిమ్‌లకు ఎప్పటికప్పడు పరిష్కారం చూపాలన్నారు. డిసెంబర్ 15వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించే ఆడుదాం ఆంధ్రాలో క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సచివాలయ స్థాయిలో వేగవంతం చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైన ఈనెల 27వ తేదీ నుండి డిసెంబర్ 13వ తేదీ వరకు నిర్వహించే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నేటి వరకు జిల్లాలో 10 వేల వరకు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. ప్రక్రియలో వెనుకబడి ఉన్న మైలవరం, ఇబ్రహీంపట్నం, పెనుగ్రంచిప్రోలు, జగ్గయ్యపేట, చందర్లపాడు, కంచికచర్లలో డబుల్ డిజిట్ రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించామని, ప్రక్రియను మరింత వేగవతం చేసి రిజిస్ట్రేషన్‌లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని కలెక్టర్ కోరారు.

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలకు పరిష్కారం చూపండి

ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం (స్పందన)లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా సంబంధిత శాఖల అధికారులు పరిష్కారం చూపాలన్నారు. ఏ స్థాయిలోను పెండింగ్ అర్జీలు ఉండరాదన్నారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, డిఆర్‌వో ఎస్‌వి నాగేశ్వరరావు, హౌసింగ్ పీడీ రజిని కుమారి, డిఇవో సివి రేణుక, డిఎస్‌డివో యు. శ్రీనివాస్‌రావు, ఛీఫ్ కోచ్ ఎస్ ఏ అజీజ్ పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

నేను ది.27-10-2023వ తేదిన విజయవాడ, కృష్ణలంక, గీతానగర్, యస్.బి.ఐ బ్యాంకు వద్ద నా యింటి దస్తావేజులు ఫోటోస్టాట్ కాఫీలను తీయుచుండగా నాకు హక్కుగా గల డోర్ నెం:61-7/7-3, మీసాల మధుసూదనరావు వీధి, కృష్ణలంక, విజయవాడ-13, ఎన్టీఆర్ జిల్లా, సిరాస్తికి సంబంధించిన విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన దస్తా వేజు నెం:9017/1982 నా వద్ద నుండి జారీపడి పోయినది. ఎంత వెదకిన దొరకలేదు. కావున దొరికిన వారు తెలియజేయగలరు.

ఇట్లు:- గోపిశెట్టి ప్రసాద్, తండ్రి వెంకటేశ్వర్లు, డోర్ నెం:61-7/7-3, మీసాల మధుసూధనరావు వీధి, కృష్ణలంక, విజయవాడ-13,
ఫోన్: 94403 85373

NOTICE
IN THE COURT OF THE HON'BLE 2ND ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
E.P.No.272/2018 in O.S.No.443/2013

Between:
Damarla Vasantha Rao ...D.H.R.
AND
Komarapuri Gangachalam & Others ...J.D.R.'s

To,
J.D.R. No-5: Komarapuri Srinivas, S/o. Gangachalam, R/o. Door No. 47-8-14, Besides China Rice Mill, Gunadala Village, Vijayawada.

పై నెంబరు E.P.లో **5వ జె.డి.ఆర్.** అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా SALE నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది.11-12-2023 ఉ.గం. 10.30 ని.లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేట్ ద్వారా గాని, హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది: 11-12-2023

జి.వి.రమణ, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9848231931

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE AT :: VIJAYAWADA
E.P. No. 449 /2023 in AOP. No : 992 /2013

Between:
SHRIRAM FINANCE LIMITED (Formerly known as Shriram Transport Finance Company Limited), Bhavanipuram Branch., Rep. by its Authorised Signatory/Spl.P.A. Holder, Mr.Mediboina Venkateswara Rao ...DHR
AND
Shaik Ibrahim & another ... Jdr's

To,
JDR No.2 Omer Khan, S/o. Moulana Khan, Age 33 Years, D.No: 9-63-24/A, Hamid Sahed Veedhi, Kothapeta, Vijayawada, Krishna Dist.

Please take notice that the above E.P. had filed for recovery of E.P. amount and the Hon'ble court ordered notice to you and posted the E.P. to 30.11.2023 for your appearance. So you are hereby requested to appear before the Hon'ble court on 30.11.2023 at 10.30 A.M., in person or through your advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court dated 20.10.2023)

PULI. SRINIVASA RAO,
Advocate,
41-20/5-55, Kalpana Prints Road,
Krishna Lanka, Vijayawada-520013
Cell : 9553527999

పాస్‌పోర్టులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం, మునకుళ్ల గ్రామానికి చెందిన గువ్వల పద్మావతి వైఫ్ ఆఫ్ రాంభూపాల్ రెడ్డి అను నాకు **K 3152951** నెంబరు గల పాస్ పోర్ట్, గువ్వల రాంభూపాల్ రెడ్డి సన్నాఫ్ నాగిరెడ్డి అను నాకు **K31842579** నెంబరు గల పాస్ పోర్ట్‌లు ఉన్నాయి. ఇట్లుండగా మా ఇరువురి పాస్ పోర్టులు రెన్యువల్ కోసం స్లాట్ బుక్ చేయించుకునేందుకు తిరువూరు ఆటోలో 20-11-2023వ తేదీన వస్తుండగా మార్గమధ్యలో ఎచ్చటనో రెండు పాస్ పోర్టులు ఉన్న కవరు జారిపోయినది. వెంటనే ఎంత వెతికనను దొరక లేదు. ఎవరికైనా పై నెంబర్లతో ఉన్న రెండు పాస్ పోర్టు లు దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియ పరచగలరు.

ఇట్లు
గువ్వల రాంభూల్ రెడ్డి,
గువ్వల పద్మావతి,
సెల్: 9542476630

సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ప్రశంసనీయం

టైలరింగ్ శిక్షణను ప్రారంభిస్తున్న సురేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ: సమాజ అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ప్రశంసనీయమని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు తెలిపారు నవ చైతన్య కళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవనిగడ్డలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని అవనిగడ్డలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మహిళల అభివద్ధితోనే కుటుంబాలు గ్రామాలు అభివద్ధి సాధ్యమని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు కేవలం ఆర్థికంగా అభివృద్ధి సాధించడమే కాకుండా రాజకీయాలలో కూడా పురుషులతో పాటు రాణించాలని సూచించారు. కుట్టుమిషన్లు శిక్షణ పొందడం ద్వారా మరింత ప్రావీణ్యత సాధించి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని కూడా అందిపుచ్చుకోవాలని కనకదుర్గ కోరారు. సంక్షేమ సంఘం చైర్మన్ దిరిశం బాలకోటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండే రాఘవ కుట్టు మిషన్ శిక్షకురాలు ఇమ్మడిశెట్టి హేమ మెగావత్ గోపి కే సీతామహాలక్ష్మి కనగాల రాధా ప్రముఖ కళాకారుడు కొరికిపూడి గిజ్జను తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

ఆర్చరీ పోటీల్లో ప్రతిభ చాటిన బసవయ్య

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల 25 నుండి 27 వరకు మన్యం జిల్లా పార్వతీపురంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 ఆర్చరీ పోటీలలో అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్ అంద్రా రాజు టెండుల్కర్ బసవయ్య స్టేట్ ఫస్ట్ సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకోగా ఆ విద్యార్థిని బుధవారం ఎస్ వి ఎల్ కళాశాలలో ఘనంగా సత్కరించారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని బసవయ్యను ఘనంగా సత్కరించారు. ఈ



కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి నాగేశ్వరరావు పీడీ నారాయణ పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కంకిపాడు: గొడవర్రు గ్రామంలో ముచ్చు ఫణిశ్వరరావు, వెంకట రమణ, ముచ్చు రాజేంద్ర ప్రసాద్, సాయి లక్ష్మి గత పది సంవత్సరాలుగా నివశిస్తున్నారు. గత పది సంవత్సరాల నుండి పూరిగుడిసెలో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత ఆదివారం రాత్రి సమయంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు పూర్తిగా దగ్ధం అవ్వటంతో ఇంట్లో ఉన్న వాళ్ళు అందరూ కట్టుబట్టలతో మిగిలారు. రక్ష ఫౌండేషన్ చైర్ పర్సన్ చైర్ పర్సన్ పడమట స్నిగ్ధ బాధితులకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మరీదు గురుప్రసాద్, మాదు శివప్రసాద్, ముక్కు అవినాష్, చెన్ను బాబూజీ, కోనేరు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అభిషేక బిందెలు బహూకరణ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల గ్రామానికి చెందిన గెల్లి వెంకటేశ్వర్లు భార్య సౌభాగ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఘంటసాల లోని జలధీశ్వరస్వామి దేవాలయానికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం, కోట ముత్యాలమ్మ దేవాలయాలకు అభిషేక బిందెలను అందజేశారు. బుధవారం ఆయా ఆలయాల ట్రస్టీలు గొర్రెపాటి జగన్ మోహన్ రావు, గొర్రెపాటి రామకష్ణ, వేమూరి ప్రవీణ్ లకు గెల్లి కుటుంబ సభ్యులైన చలపతి ద్వారా అందజేశారు.

‘ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ విజయం ఖాయం’

ప్రజాశక్తి-గుడివాడ: దేశ ప్రజలు ఇండియా కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వింత సంజీవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అతిథి ఇన్ హోటల్ లో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శిష్టా దత్తాత్రేయులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ 80 సీట్లు సాధిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనతో దేశం పూర్తిస్థాయిలో అప్పుల ఊబిలోకి వెళ్లిపోయిందన్నారు. మన రాష్ట్రంలో ప్రజావేదికను కూల్చివేతతో జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభమైందన్నారు. జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు మోడీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 27 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని ఈసీ ప్రకటించడం జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమికి చంద్రబాబు మద్దతు ప్రకటిస్తే కలిసి పోటీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వడ్డాది రాజేష్, జిల్లా నాయకులు గణేష్ బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంజీవరెడ్డి

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని పద్దెమినిది సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా చేరి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఉయ్యూరు ఆర్డీవో డి.రాజు అన్నారు. క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం (ఎస్వీఈఈపీ) భాగంగా బుధవారం ఏజీఅండ్ఎస్ జూనియర్ కళాశాల విద్యా ర్థులతో పట్టణంలో ఓటర్లుగా చేరడం, ఓటు హక్కు వినియోగించుకోవడంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె. మస్తాన్, డిప్యూటీ తహసీల్దార్ ఈవీ శ్రీధర్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణాశ్రమం గురూజీ ముత్తేవి సీతారాం మృతి

ప్రజాశక్తి-మొవ్వ: పెదముత్తేవి గ్రామంలోని శ్రీ కృష్ణాశ్రమం గురుదేవులు, ముముక్షుజన మహా పీఠాధిపతి ముత్తేవి సీతారాం (67) మంగళవారం రాత్రి విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించారు. బుధవారం మధ్యాహ్నం వరకు పెదముత్తేవి గ్రామంలోని స్వగృహంలో ప్రజల దర్శనార్థం మృతదేహాన్ని ఉంచారు. అనంతరం అంతిమ సంస్కారాలు శ్రీకృష్ణాశ్రమంలో నిర్వహించారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీపతి స్వామి దేవాలయం అనువంశిక ధర్మకర్తగా, శ్రీ లక్ష్మీప్రస స్వామి విద్యా విహార్ సాంస్కృత విద్యాలయం కరస్పాండెంట్‌గా సీతారాం కొనసాగుతున్నారు. ఆశ్రమంలో హోమియోపతి వైద్యం కూడా నిర్వహిస్తూ పేదలకు సేవలు కొనసాగిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు గౌర కృష్ణ, శ్రీ వాసుదేవ కృష్ణ చరణ్ ఉన్నారు.

మోటారు షెడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని రామకోటిపురం కొత్తపేట అవనిగడ్డ గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కరించే దానికి అవనిగడ్డలో రూ 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన తాగునీటి మోటారు పంపు షెడ్డును ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ మోటార్ షెడ్ ద్వారా మూడు గ్రామాలకు సంబంధించిన తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ రామకోటిపురం సర్పంచులు గోరుముచ్చు ఉమా లక్ష్మీ, తిరుపతమ్మ, రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం మరియాదేవి, ఎంపీపీ తుంగల సుమతీదేవి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ న్యూస్: గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భవాని రైతులకు సూచించారు. రంగన్నగూడెం అర్బీకే ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అగ్రిఅడ్వయిజరీ బోర్డు చైర్మన్ పడకల వీర్రాజు, పీఏసీఎస్ అధ్యక్షురాలు కసుకుర్తి స్వరూపరాణితో కలిసి బుధవారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలులో తేమశాతం, తూకాలను స్థానిక టెక్నికల్ అసిస్టెంట్ సాయంతో సరిచూసుకోవాలని రైతులకు సూచించారు.హమాలీ చార్జీలను రైతులు కాకుండా పీఏసీఎస్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, మండలంలోని రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, ఎంపీపీ యరగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, పీఏసీఎస్ అధ్యక్షురాలు కసుకుర్తి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

‘బుసక అక్రమ తోలకాన్ని అరికట్టాలి’

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం కష్ణానది నుంచి జరుగుతున్న బుసక అక్రమ తోలకాలను తక్షణమే నిరోధించాలని శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా) డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీకాకుళం కృష్ణానది నుంచి బుధవారం యంత్రాల సహాయంతో టిప్పర్లలో బుసక అక్రమ రవాణాకు జరుగుతుందని, ఎలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రక్రియ జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. టిప్పర్ బుసుక రూ.5 వేలు చొప్పున విక్రయాలు చేపడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, బుసక తవ్వకాలు నిలుపుదల చేయకపోతే టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా తోలకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి: అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పూర్తవుతున్నప్పటికీ రాష్ట్రంలో చేసిన అభివద్ధి ఇదీ అని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నారని టిడిపి పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. బటన్ నొక్కుడు పేరుతో హడావుడి చేస్తూ ధరలు, పన్నుల బాదుడు, ఛార్జీల మోతతో పేదల గొంతు నొక్కుతున్నాడు. ఇలాంటి జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమినపుడే రాష్ట్రాభివద్ధి సాకారమవుతుందన్నారు. ఈ మేరకు బుధవారం పెద్దపారుపూడి మండలం గుర్విందగుంట గ్రామంలో ‘బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ’ కార్యక్రమం నిర్వహించారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చల్సాని రమేష్ చౌదరి (చంటి), దగాని లెనిన్, వగుండమనేని శ్రీనివాసరావు (స్వామి) కలపాల కిషోర్ పాల్గొన్నారు.

రాఘవేంద్రరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: దివిసీమకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త హైదరాబాదులోని బొండాడ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి ఎం ఓ బొండాడ రాఘవేంద్రరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వంగర శేషగిరిరావు జీవితకాల సభ్యులు కోడూరు శ్రీనివాసరావు గరికిపాటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నాగాయలంక వృద్ధాశ్రమం చల్లపల్లిలోని పార్వతమ్మ తోట ఆదరణ వద్ధాశ్రమం బాపట్ల జిల్లా నగరం మండలం అల్లపర్రు అమ్మఒడి ఆశ్రమం ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి ఆశ్రమంలో వృద్ధులు, అనాధ పిల్లలకు స్వీట్లు పండ్లు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సొసైటీ చైర్మన్ వంగర శేషగిరిరావు తెలిపారు.

మహిళలకు కుట్టుశిక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా నైపుణ్యం, ఉపాధి కల్పించే ప్రాధాన్యతతో స్వశక్తి గ్రామీణ ఉపాధి శిక్షణ స్త్రీలకు యూనియన్ బ్యాంక్, స్వర్ణ భారతి ట్రస్ట్ ఆత్కూరు, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, వల్లభనేని అరుణ మెమోరియల్ ట్రస్ట్ వారి సంయుక్త నిర్వహణలో 18 నుండి 45 సంవత్సరముల స్త్రీలకు 30 రోజుల పాటు ఎంపీడీఓ ద్వారా ఎంపిక కాబడిన 35 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు యూనియన్ బ్యాంక్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి అన్నారు. వారంలోపు శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని, శిక్షణ తీసుకునే వారికి భోజనం, టిఫిన్ తదితర సామాగ్రి సదుపాయాలను కూడా ఉచితంగానే ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిరావు, ఈవోపీఆర్డి అమీర్ బాష, ఎపిఎం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కంకిపాడు: బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో బుధవారం కంకిపాడులోని 174వ బూత్ పరిధిలో టిడిపి నాయకులు పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ అన్నవరపు శివపార్వతి, కొండా నాగేశ్వరరావు, గోగినేని వెంకటరమణ, పులి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో

తరుణ్ ఆదిత్యకు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో కెవిఆర్ కాలేజ్ క్రీడాకారుడు తరుణ్ ఆదిత్యకు గోల్డ్ మెడల్ లభించింది. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు కర్నూల్లోని జడ్‌పిహెచ్‌ఎస్ మిలటరీ కాలనీలో ఈ నెల 23 నుండి 25 వరకు జరిగినవి. ఈ పోటీల్లో నందిగామ కె.వి.ఆర్ కాలేజ్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 73 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. తరుణ్ ఆదిత్యను కాలేజీ ప్రెసిడెంట్ బాబూరావు, సెక్రటరీ వాసిరెడ్డి గోపాలకష్ణమూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ పులగం రాయప్ప, ఫిజికల్ డైరెక్టర్ డా.వాసిరెడ్డి నాగేశ్వరావు, గేమ్స్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

ముగిసిన అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - మైలవరం : మూడు రోజులుగా స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హను మరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో జరుగు తున్న కష్ణ యూని వర్సిటీ అంతర్ కళా శాలల వాలీ బాల్ పోటీలు బుధ వారంతో ముగిశాయి. మొత్తం 18 టీములు పాల్గొన్నాయి. మహిళల విభాగంలో విజయవాడకు చెందిన పి.పి.సిద్ధార్థ, ఉయ్యూరుకు చెందిన ఏజీ అండ్ ఎస్.జి.ఎస్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొవ్వ, పురుషుల్లో పిపి సిద్ధార్థ విజయవాడ ప్రథమ, ఎస్‌ఆర్‌ఆర్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విజయవాడ ద్వితీయ, ఆంధ్ర లైలా కళాశాల విజయవాడ తతీయ, నాలుగో స్థానాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తిరువూరులు కైవసం చేసుకున్నాయి. విజేతలకు సిపిడిపీ మెంబర్లు, కళాశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. అన్ని కళాశాలల నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి దక్షిణ భారత విశ్వవిద్యాలయాల పోటీలకు పంపనున్నట్లు మన్నే స్వామి తెలిపారు.

బహుమతి అందజేస్తున్న దశ్యం

పుస్తక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకోవాలని ప్రముఖ రచయిత ఫాదర్ పి.జోజయ్య అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో లయోలా పుస్తక వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను బుధవారం ఉదయం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు సబ్జెక్టు పుస్తకాలతో పాటు జనరల్ నాలెడ్జి పుస్తకాలను చదవాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల విజ్ఞానంతో పాటు పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. 70 సంవత్సరాల లయోలా లైబ్రరీ సేకరణ అనే అంశంపై పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ జి.ఎ.పి.కిశోర్, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ యం.సగాయరాజ్ మాట్లాడారు. విజువల్ కమ్యూనికేషన్ డైరెక్టర్ ఫాదర్ జి.రాయప్ప మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో పుస్తక పఠనం ఉన్నత స్థితికి తీసుకువెళ్లి సమాజంలో అందరినీ మార్చగల శక్తి సంపాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు, పిజి లైబ్రేరియన్ టి.రోజామణి, పుస్తక సమీక్ష సంఘం కో ఆర్డినేటర్ డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్‌కుమార్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న ఫాదర్ కిశోర్, ఇన్‌సెట్‌లో విద్యార్థులు

క్రీడల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని నేటితరం యువత క్రీడా ప్రతిభ ద్వారా జిల్లాకు మరింత పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని... జాతీయస్థాయి క్రీడలకు నగరం ఆతిథ్యమివ్వడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (ఏపీటీటీఏ) ఆధ్వర్యంలో నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023ను బుధవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు లాంఛనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన పీవీ సింధు, కోనేరు హంపి, ఎంఆర్ లలిత్ బాబు, జ్యోతి సురేఖ, బి.ధీరజ్, ఎన్.అనూష వంటి ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచి జిల్లా పేరును ప్రపంచ పటంలో నిలపటం గర్వకారణమన్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో కరణం స్ఫూర్తి, శైలు నూర్‌బాషాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందారన్నారు. నూర్‌బాషా క్రీడాప్రతిభను గుర్తించి ఆమెకు పోస్టల్ డిపార్ట్‌మెంటులో ఉద్యోగావకాశం కల్పించినట్లు తెలిపారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహక ఏర్పాట్లు చేశామన్నారు. నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023 మెగా క్రీడా ఈవెంట్‌కు జిల్లా ఆతిథ్యమివ్వడం, మునిసిపల్ ఇండోర్ స్టేడియం వేదిక కావడం అభినందనీయమన్నారు.

వారం రోజుల పాటు ఛాంపియన్‌షిప్ పోటీలు : ఏపీటీటీఏ ప్రెసిడెంట్ కేవీఎస్ ప్రకాష్‌రావు నవంబర్ 29 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు వారం రోజుల పాటు నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023 పోటీలు జరగనున్నట్లు ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేవీఎస్ ప్రకాష్‌రావు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 1600 మంది క్రీడాకారులకు పైగా ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2023 పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీటీటీఏ ప్రెసిడెంట్ కేవీఎస్ ప్రకాష్‌రావు, టీటీఎఫ్ఐ జనరల్ సెక్రటరీ కమలేష్ మెహతా, విశ్రాంత ఐటీ కమిషనర్, ఐఆర్ఎస్ అధికారి కేఎస్ రాజేంద్ర కుమార్, ఏపీటీటీఏ వైస్ ప్రెసిడెంట్ వి.భాస్కర్‌రామ్, తదితరులు పాల్గొన్నారు.

టిటి పోటీల ప్రారంభంలో కలెక్టర్ డిల్లీరావు

క్రీడాకారుడిని అభినందిస్తున్న కలెక్టర్

అర్జున అవార్డు గ్రహీతలకు సత్కారం : పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. ఏపీటీటీఏ, టీటీఎఫ్ఏ ప్రతినిధులు అర్జున అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. అర్జున అవార్డులు పొంది విశిష్ట గుర్తింపు సాధించిన కమలేష్ మెహతా, ఎస్.రామన్, జి.సాతియన్, ఆకుల శ్రీజలను సత్కరించారు.

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో

సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు మహిళలకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మెప్మా, విజయవాడ నగరపాలక సంస్థ సహకారంతో వన్‌టౌన్ న్యూ జైన్ టెంపుల్ సమీపంలోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ బ్రాంచ్‌లో సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ మహిళలకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడలోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ షేక్ షహనాజ్ ఈ శిబిరానికి హాజరైన మహిళలకు ఇసిజి, గుండె స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ మహిళల్లో కూడా గుండె జబ్బులు పెరుగుతున్నాయన్నారు. అందువల్ల గుండె జబ్బుల పట్ల అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీలైనంతవరకు రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించుకుంటూ వాటిని అదుపులో ఉంచుకోవాలని, అధునాతన వైద్య పరీక్షల ద్వారా దాగి ఉన్న గుండె జబ్బులను కనుగొనే టెక్నాలజీ అందుబాటులోనికి వచ్చిందని అన్నారు. బిపి, షుగర్, వంశ పారంపర్యంగా గుండె జబ్బులు ఉన్నవారు ఆ పరీక్ష చేయించుకోవడం ద్వారా దాగినున్న గుండె జబ్బును ముందే గుర్తించి వైద్యం చేయించుకోవచ్చని సూచించారు. ఈ గుండె వైద్య శిబిరానికి ముఖ్య అతిధి గా హాజరైన విజయవాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ పేద మహిళలకు ఉచితంగా ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నందుకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు, హాస్పిటల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిడిఒ దుర్గాప్రసాద్, మెప్మా టిఇ డాక్టర్ ఫణి కుమార్, డిఎంసి మహా లక్ష్మీ, సోషల్ వర్కర్ తేజస్వర్, రాజేష్, నాగమణి, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. ఈశిబిరంలో 32 మందికి ఉచితంగా గుండె వైద్య పరీక్షలు నిర్వహించామని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజర్ దుర్గా ప్రకాష్ తెలిపారు. ఈకార్యక్రమానికి సహకరించిన నగర పాలక సంస్థ అధికారులకు అభినందనలు తెలిపారు.

క్లెయిమ్‌ల పరిష్కారంలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రయివేటు రంగ జీవిత బీమా సంస్థల్లో క్లెయిమ్ సెటిల్ మెంట్ నిష్పత్తిలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ అగ్రస్థానంలో ఉందని సంస్థ రీజనల్ ఇనఛార్జి కె.రాంబాబు తెలిపారు. సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ క్లెయిమ్ సెటిల్ మెంట్ నిష్పత్తి 98.7 శాతం, నిజమైన డెత్ క్లెయిమ్ సెటిల్ చేయడానికి సగటున 1.2 రోజులు పట్టిందన్నారు. క్లెయిమ్ మొత్తాన్ని తక్షణమే పొందారన్న భరోసా కలిగించిందని తెలిపారు. ఇతర ప్రయివేటు ఇన్సూరెన్స్‌లతో పోలిస్తే తమ సంస్థ ప్రథమ స్థానంలో ఉందన్నారు.

వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్ విడుదల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సోనీ ఇండియా ఆధ్వర్యంలో యువత కోసం సరికొత్తగా ఇన్జోన్ హెచ్ 5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ సెంటర్ మేనేజర్ ఎం.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది 28 గంటల పాటు నిరంతరాయంగా గేమ్ ప్లేను అందిస్తుందని తెలిపారు. పొడిగించిన పీసీ గేమ్ ప్లే సెషన్‌లలో చక్కటి సౌకర్యాన్ని అందించడంతో వినియోగదారులకు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే విధంగా రూపొందించారని తెలిపారు. ఖచ్చితమైన 360 స్పేషియల్ సౌండ్ ద్వారా శక్తివంతమైన 3డి సౌండ్ పొజిషనింగ్‌తో రూపొందించారని తెలిపారు.

1 నుండి బోన్సాయ్ ఎగ్జిబిషన్

అమరావతి బోన్సాయ్ సొసైటీ అధ్యక్షురాలు అమృతకుమార్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొక్కలు ప్రకతి ప్రసాదించిన వరమని, స్వచ్ఛత కలిగిన మొక్కలు వల్ల మంచి ఆక్సిజన్, పర్యావరణం లభిస్తుందని అమరావతి బోన్సాయ్ సొసైటీ అధ్యక్షురాలు అమృతకుమార్ తెలిపారు. బుధవారం ఎంజీ రోడ్డులోని జెల్లీబీల్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, డిసెంబరు 1, 2, 3 తేదీల్లో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ సమీపంలోని రాజీవ్‌గాంధీ మున్సిపల్ పార్కులో గత సంవత్సరం ఏర్పాటు చేసిన అమరావతి బోన్సాయ్ గార్డెన్స్‌లో ఈ ఎగ్జిబిషన్ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2018లో ప్రారంభమైన అమరావతి బోన్సాయ్ సొసైటీ మొక్కల పెంపకంపై ఇప్పటి వరకు అనేక అవగాహన సదస్సులు, శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి ప్రజలకు బోన్సాయ్ మొక్కలను అందుబాటులోకి తెచ్చామన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ సహకారంతో రాజీవ్‌గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన బోన్సాయ్ గార్డెన్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుందని, ఈ ఎగ్జిబిషన్‌లో 75 రకాల బోన్సాయ్ మొక్కలను ప్రదర్శిస్తామని పేర్కొన్నారు.

బోన్సాయ్ మొక్కలను చూపుతున్న నిర్వాహకులు

రాజీవ్‌గాంధీ పార్కులో డిసెంబరు 1వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొంటారని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో అమరావతి బోన్సాయ్ సొసైటీ ఉపాధ్యక్షురాలు ఎర్నేని పద్మజ, ఇన్‌ఛార్జి సెక్రటరీ కె.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి గమిని సునీత, కోశాధికారి కంచర్ల దుర్గాసౌజన్య, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు డాక్టర్ కోనేరు నీలిమ, జోసఫ్ కెనడి పాల్గొన్నారు.

ఉపాధి కోసం నియామకాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందించాలనే ప్రధాన ఉద్దేశంతో ప్రత్యేకమైన వ్యక్తలకు ఉపాధి కోసం నియామకాలను అమెజాన్ నిర్వహిస్తుందని సంస్థ ప్రతినిధి కమలేష్ తెలిపారు. నగరంలోని అమెజాన్ సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులలో ప్రత్యేక ప్రతిభను గుర్తించడంతో పాటు, వారికి స్థిరమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోనే ప్రత్యేక నియామకాలను చేపట్టినట్లు తెలిపారు. ఆటిస్టిక్, మేధో వైకల్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వృత్తి పరమైన శిక్షణ ఇచ్చేందుకు ప్రముఖ సంస్థ ఎఆర్‌సి సంస్థతో అమెజాన్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.